నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం07
మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# అభివృద్ధి కావాలో...అరాచకం కావాలో.... ప్రజలు ఆలోచించాలి

## -మహిళ లకు దొంగ హామీలు ఇచ్చి మోసం చేసిన దగా కోరు చంద్రబాబు -వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల

**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)**మహిళలకు దొంగ హామీలు ఇచ్చి మోసం చేసిన దగాకోరు చంద్రబాబు నాయుడు అని నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు.సోమవారం సాయంత్రం వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎన్నికల రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్ బుజ బుజ నెల్లూరు ప్రజలతో ఆ ప్రాంతం మొత్తం కిక్కిరిసిపోయింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఇబ్బంది పడకూడదన్న మంచి ఉద్దేశంతో ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తున్న వాలంటీర్ వ్యవస్థను అడ్డుకొని కోర్టులో కేసులు వేసి మరి వృద్ధులకు అందే



పింఛన్ ను ఆపిన దుర్మార్గుడు చంద్రబాబు నాయుడు అని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. మే 13వ తేదీ జరగనున్న సాధారణ ఎన్నికల్లో ప్రజలందరు నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న తనను నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయి రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్థానిక ప్రజలను వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి వైవి రామిరెడ్డి, డివిజన్ ఇన్చార్జి షేక్ నవాబ్ జాన్, డివిజన్ పరిశీలకులు ఏఎంసీ చైర్మన్ కోటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు బద్దేపూడి రవీంద్ర, శ్రీహరి యాదవ్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, షేక్ ఖాదర్ భాషా, షేక్ అమీర్జాన్, దాసరి లావణ్య, నియోజకవర్గం పరిశీలకులు సుధాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి లంక రామశివారెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏసు నాయుడు, పాల్గొన్నారు.

## ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి టిడిపికే సాధ్యం-కాకర్ల. సురేష్



**దుత్తలూరు (మేజర్ న్యూస్).** ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి ఒక టిడిపికే సాధ్యమని ఉదయగిరి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు సోమవారం పల్లె పల్లె కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వెంకటం పేట పాపం పల్లి నందిపాడు రేట్ల దీన్నె భైరవరం రాచ వారి పల్లి ప్రచారం నిర్వహించారు తొలుత వెంకటం పేటలో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుత్తలూరు మండలం వెంకటం పేట గ్రామ సమీపాన స్వయంభూగా వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభయాంజనేయ స్వామి అభయమిచ్చి ముందుకు నడిపించాలని వేడుకున్నారు. అనంతరం దుత్తలూరు టిడిపి మండలం నాయకత్వంలో గ్రామ నాయకులు సారథ్యంలో వెంకటం పేట గ్రామంలో పల్లె పల్లెకు కాకర్ల ఇంటింటి ప్రచారం నిర్వహిచారు ఈ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ... గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న నెల్లూరు పోలీసులు



**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై గ్రామాల్లోని ప్రజలకు స్థానిక పోలీసులు అవగాహన గెలిపిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ తెలిపారు. గ్రామాల్లోని ప్రజానీకంతో మమేకమై, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు.అదేవిధంగా గ్రామాల్లోని ప్రజలకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కల్పించడంతోపాటు

మిగతా 2లో

## రానున్న ఐదేళ్లలో మరింతగా సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్సీపీ యువనేత నేహారెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్)**వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు సంతృప్తితో ఉన్నారని, జగనన్ననే మళ్లీ గెలిపించుకుంటామని ప్రచారానికి వెళ్లిన మాతో స్వచ్ఛందంగా ముందుకొచ్చి చెబుతున్నారని వైఎస్సార్సీపీ యువనేత, పార్టీ నెల్లూరు లోక్ సభ సభ్యులు, విజయసాయి రెడ్డి కుమార్తె నేహారెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం నెల్లూరు

మిగతా 2లో

## పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ హరి నారాయణ



**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు నగరంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పరిశీలించారు. సోమవారం వి ఆర్ లా కళాశాల, డికె దబ్ల్యూ కళాశాలలో రెండో రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించి, అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులందరూ ఈనెల 8వ తేదీలోగా నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల్లో తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఆరోగ్య భీమా 25 లక్షలు అందిస్తాం

### - గడపగడపకు ప్రచారంలో పొంగూరు రమాదేవి

**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**ప్రజాసేవకై నెల్లూరు నగరాన్ని భాగ్యనగరంగా తీర్చిదిద్దేందుకు, సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే, అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వి.పి.ఆర్ నారాయణ గార్లను మీ ఇంటి బిడ్డల ఆశీర్వదించాలని నగరంలోని 51 వ డివిజన్ కపాడిపాలెం, కనిక హాస్పిటల్, ఆరవ డివిజన్ పప్పుల వీధి పార్క్ సెంటర్, పలు ప్రాంతాలలో నేడు మాజీ మంత్రివర్యులు నెల్లూరు నగర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి, నారాయణ గారి సోదరి పల్లి, ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేశారు, మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నారాయణ, విపిఆర్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా పొంగూరు రమాదేవి మీడియాతో మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలను చేర్చడం జరిగింది, గతంలో నారాయణ సార్ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో క్రిస్టియన్ ల కొరకు 5 ఎకరాల స్మశాన వాటిక, పేద ప్రజల కోసం రెండు కమ్యూనిటీ హాళ్లు, 5 మేజర్ కాలువలు, కల్వర్టులు, సిమెంట్ రోడ్లు, ఎల్ఇడి లైట్లు, అని నారాయణ సార్ గారే మేము అడక్కు ముందే చేశారని, నారాయణ సారే రావాలి, మా కోసం నగర



అభివృద్ధి కోసం, మేము గెలిపించుకుంటామని ప్రజలు భరోసాని వారి యొక్క నమ్మకాన్ని తెలియజేస్తున్నారు, చంద్రన్న అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్ అందించనున్నారు, అలాగే ప్రతి పేదవాడి ఆరోగ్యానికి దేశంలోనే ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఆరోగ్య భీమా 25 లక్షలు, టిడిపి ప్రభుత్వం అందజేయనుంది, వచ్చే ప్రభుత్వంలో బలమైన స్థితిలో ఉండేందుకు, నెల్లూరు ఎంపీగా వీపీఆర్ గారిని, నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా నారాయణ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని అందరినీ అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లూరు నియోజకవర్గం

## నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేసిన కొప్పుల రాజు



**నెల్లూరు (మేజర్ న్యూస్)**కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పూర్తిగా యువతకే అంకితం అని కొప్పుల రాజు అన్నారు. నెల్లూరు నగరంలోని డిఆర్ ఉత్తమ్ హోటల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్ట్ 2008 లో సోనియాగాంధీ ద్వారా పి పి పి పద్ధతిలో నెల్లూరు జిల్లా యువతకు ఉద్యోగాలు కల్పించాలని గొప్ప ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ప్రారంభిస్తే నేడు బిజెపి ప్రభుత్వం పూర్తిగా ఆదాని పాలు చేసిందని కొప్పుల రాజు అన్నారు. ఈ పోర్టు ద్వారా వనరుల దోపిడీ కి వాడుకుంటున్నారు . కార్యక్రమంలో రాజేష్ లిలోతియా శివాజీ రావు మోషే జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కు రెండవ రోజు 976 ఓట్లు నమోదు

**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్ )**సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా 117 - నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆదివారం నుంచి ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో మొత్తం 2419 ఓట్లలో తొలిరోజు 33.56 శాతంగా 812 ఓట్లను ఓటర్లు వినియోగించుకున్నారని, రెండవ రోజైన సోమవారం 40.34 శాతంతో 976 ఓట్లను ఓటర్లు వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., ఒక ప్రకటనలో తెలియజేసారు. రెండు రోజులకు కలిపి 73.91 శాతం ఓట్లు నమోదయ్యాయని వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ఉన్న ప్రతి ఒక్క సిబ్బంది మిగిలిన రోజుల్లో తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్.ఓ సూచించారు.

## తండ్రీ గెలుపే లక్ష్యంగా తనయ విస్తృత ఎన్నికల ప్రచారం-ఆదాల హిమబిందు ఎన్నికల ప్రచారం



**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్ )** నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి గెలుపే వచ్చిందా ఆయన కుమార్తె ఆదాల హిమబిందు విస్తృత ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం రూరల్ నియోజకవర్గంలోని 12వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులతో కలిసి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఆయన కుమార్తె ఆదాల హిమబిందు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు కాటంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, రఘురామిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, గున్నం చంద్రమౌళి, రాదయ్య, సాంబయ్య, వెంకటేష్, రాజేష్, మణి తదితరులతోపాటు ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, యువ నాయకులు కొండ్రేడ్డి భరత్ కుమార్, నగర హ్యాపీ మహిళా అధ్యక్షురాలు లక్ష్మిసునంద, నగర పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, టీఎల్ఎఫ్ అధ్యక్షులు హరిత రెడ్డి, భార్గవిరెడ్డి, రోజారాణి స్థానిక వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ... గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న నెల్లూరు పోలీసులు

ప్రజలకు రక్షణ, భద్రత కలిగించడమే పోలీసుల ముఖ్య ధ్యేయమని, ఎన్నికల్లో ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా, ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అందుకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, ఎటువంటి గొడవలు లేకుండా సజావుగా నిర్వహించేలా అందరు సహకరించాలని పోలీసులు కోరారు. గ్రామాలు, కాలనీల్లో ఎన్నికల వేళ శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా గొడవలు, కొట్లాటలకు దూరంగా ఉండాలని, అందరూ సోదరభావంతో మెలగాలన్నారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే పోలీసు సమాచారం ఇవ్వాలని సూచించారు.గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

## రానున్న ఐదేళ్లలో మరింతగా సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్సీపీ యువనేత నేహారెడ్డి

నగరంలోని 39వ డివిజన్లో పార్టీ డివిజన్ ఇంచార్జ్ మాణిక్యాల సునీల్, రాష్ట్ర జంగం కార్పొరేషన్ చైర్ పర్సన్ వావిలేటి ప్రసన్న, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్సీపీని గెలిపించుకోవడం ద్వారా రానున్న ఐదేళ్లలో ప్రజలకు మరింత సంక్షేమం, అభివృద్ధి అందిస్తారని అన్నారు. ఈ నెల 13 న జరగనున్న ఎన్నికల్లో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ తన తండ్రి విజయసాయి రెడ్డిని, ఎమ్మెల్యేగా ఖలీల్ అహ్మద్ ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ స్థానిక నేతలు గౌరి, కమలేష్, రోహిత్, పద్మావతి, అనసూయమ్మ, విజయమ్మ, సనిత, జిల్లా పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిల్ల గౌరి, కర్తం జ్యోతి, పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షులు శశికళా రెడ్డి, మాధవి వర్మ, పార్టీ మహిళా నేతలు పిల్లా సుజాత, బెందాళం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## మా విజయాన్ని వరుణదేవుడు ముందే నిర్ణయించాడు : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

**ఇన్చార్జిగా వ్యవహరించిన 9 ఏళ్లలో ఏం చేశారో చెప్పండి**
**ఆత్మకూరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి**
**జగనన్న మెనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు**
**అన్నారెడ్డిపాళెం, సిద్దీపురంలో ముమ్మర ప్రచారం**



**సంగం(మేజర్ న్యూస్):**రాష్ట్రంలో ఫ్యాన్ గాలి మళ్లీ విస్తుందని, ఇది ముందే గ్రహించిన వరుణదేవుడు ఫ్యాన్ గాలి అడిస్తూ మా విజయాన్ని ముందుగానే నిర్ణయించాచని, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కావడం ఖాయమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. సోమవారం నంగం మండలం అన్నారెడ్డిపాళెం, సిద్దీపురం గ్రామ పంచాయతీలలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ 7 రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయని, మీ కుటుంబంలో జరిగిన సంక్షేమాన్ని చూసే మాకు ఓటు వేయాలని కోరారు. గత ప్రతిపక్ష ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాల పాటు తీవ్ర వర్షాభవం, దుర్భిక్ష్య పరిస్థితులను ప్రజలు ఎదుర్కొన్నారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమ సంస్కరణలను చేసి విద్య, వైద్యం ప్రతి ఒక్కరికి అందచేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో వైసీపీ మండల కన్వీనర్ పులగం శంకర్ రెడ్డి, వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి,బాల చంద్రా రెడ్డి,సొసైటీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి,రావుల ప్రసాద్ గౌడ్,ముడి మల్లికార్జున రెడ్డి,చందన కుమార్,ఫణీంద్ర రెడ్డి, శంకరయ్య,గంటా నరసింహులు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొడవలూరులో వైసిపి నుంచి వలసలు కంటిన్యూలిప్రశాంతమ్మకు జై కొడుతున్న ముస్లిం యువత



**కొడవలూరు (మేజర్ న్యూస్ )–** కొడవలూరు కు చెందిన నూరుల్ ఫలా ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ కార్యవర్గ సభ్యులు కోవూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. లేగుంటపాడులోని విపిఆర్ క్యాంప్ కార్యాలయంలో నూరుల్ ఫలా ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు యాసీన్, ఫక్రు, తౌసీఫ్, హుమాయున్, షాజహాన్, మున్నా, ఫజల్, షఫీఉల్లాహ్, సలావుద్దీన్, సుల్తాన్ తదితరులకు ప్రశాంతి రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా వారు నెల్లూర పార్లమెంట్ , కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థులు అయినా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ల గెలుపుకు కృషి చేస్తామన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## కొప్పుల రాజుని గెలిపించండి..! -ఇమ్రాన్ ప్రతాప్ ఘడి



**నెల్లూరు (మేజర్ న్యూస్)** నగరంలోని కోటమిట్ట షాది మంజిల్ లో సోమవారం మైనారిటీ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇమ్రాన్ ప్రతాప్ ఘడి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీలు, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. మోడీ అంటే మత కలహాలు అని అందుచేతనే మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు, అదేవిధంగా వైసీపీ టీడీపీకి ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని, కాబట్టి ఎంపీ ఓటు మన అభ్యర్థి కొప్పుల రాజుకి వేయాలని అలానే మిత్ర పక్షం నగర అభ్యర్థి రమేష్ కు ఓటు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఏఐసిసి ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత పట్టాభి పై ఫిర్యాదు చేస్తాం ... ఎంపీ అభ్యర్థి విజయ్ సాయి రెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు నగర నియోజకవర్గానికి సంబంధించి ఛీఫ్ ఏజెంట్ గా ఉన్న వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సోదరుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఎటువంటి అనుమతి లేకుండా డీకే డబ్ల్యూ కళాశాలలోని 106వ బూత్ వద్దకు వచ్చి ఓటర్లను ప్రభావితం చేస్తున్నాడని దీనిపై ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేస్తామని వైసీపీ రాజ్యసభ సభ్యులు నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని డికె డబ్ల్యూ కళాశాలలో సాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని వైసిపి నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయ సాయి రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ఎంత ఎక్కువ మంది ఉపయోగించుకుంటే అంత ప్రజాస్వామ్యానికి మంచిదని అందరు ఓటు హక్కును ఉపయోగించుకోవాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రజాదరణ ఉందన్నారు.

## ముస్లిం మైనారిటీల సంక్షేమానికి టీడీపీ కూటమి ప్రభుత్వంలో పెద్దపీట-టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 48వ డివిజన్లోని పలు ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పొంగూరు నారాయణ ల కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్ళకే పెన్షన్ అందిస్తారని, మైనారిటీలకు ముఖ్య పట్టణాల్లో ఈద్గాలకు, ఖబరిస్తాన్ లకు స్థలాలు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ టీడీపీ నాయకులు ఇంతియాజ్, జమీర్, ముజాఫర్, ఇర్ఫాన్, హుస్సేన్, స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గం

## వసతి గృహాలను మలాథియాన్ పిచికారి



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్** :-బుచ్చిరెడ్డిపాలెం నగర పట్టణంలోని పలు ప్రభుత్వ విద్యార్థుల వసతి గృహాలలో మలాథియాన్ ఫోకల్ స్ప్రే పిచికారి చేయడం జరిగింది. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ మనోజ్ ఆధ్వర్యంలో సిబ్బంది స్ప్రే పిచికారి చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవికాలపు సెలవల్లో మలాథియాన్ స్ప్రే పిచికారి చేస్తామన్నారు. తద్వారా దోమలు, పురుగులు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదేళ్లగా ఏం జరిగింది? .. టిడిపి వస్తేనే అభివృద్ధి జరుగుతుంది



**మిడవలూరు మేజర్ న్యూస్.** గత ఐదు సంవత్సరాలుగా కోవూరు నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని టిడిపి అధికారంలోకి వస్తే అభివృద్ధి చేసి చూపుతామని టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు మండలంలోని రామతీర్థంలో స్థానిక టిడిపి నాయకుడు ఆవుల వాసు ఆధ్వర్యంలో కోవూరు టిడిపి ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి తో కలసి సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.అనంతరం వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలో కోవూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అవినీతిపై రుజువులు తీసుకొస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు ఇసుక మాఫియా గ్రాములు మాఫియా తో పాటు చిరు వ్యాపారుల వద్ద నుండి వసూలుకోవటం చేయడం జరుగుతుందన్నారు ఇకపై అలాంటి ఉండవని ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల తర్వాత కోవూరు అవినీతి రహిత నియోజకవర్గంగా మారుస్తామన్నారు. ముఖ్యంగా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుంటే ప్రతి సంవత్సరం జిల్లాల్లో నాలుగు లక్షల ప్రత్యక్ష పరోక్ష ఉద్యోగాలు ఇప్పించడం అంతేకాకుండా యువతకు ఉపాధి కల్పన విషయంలో పరిశ్రమలు తీసుకువచ్చే సత్తా కేవలం చంద్రబాబునాయుడు మాత్రమే ఉందని గుర్తు చేశారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకుంటే మన పిల్లలు ఉపాధి కోసం వలసలు వెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సంవత్సరానికి మూడు సిలిండర్లతో పాటు ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు తల్లికి వందనం పేరట ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈనెల మే 13న జరగబోయే ఎన్నికల్లో ఎన్నికలలో ప్రతి ఓటర్లకు ఇచ్చే రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి కోవా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని నెల్లూరు టిడిపి ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సైకిల్ గుర్తుపై ఓటు వేసే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు. ఆవుల వాసు. బెజవాడ గోవర్ధన్ రెడ్డి. బిజెపి నాయకులు నాగేంద్ర. భాష. హరి. సురేష్. శ్రీకాంత్. టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బంగారు భవిష్యత్తు కావాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలి

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :-** మండలంలోని పంచేడు, మినగల్లు గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. అభిమానులు కార్యకర్తలు గజ మాలలతో సత్కరించారు. గ్రామాల ప్రజలు మంగళ హారతులతో ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. అడుగడుగునా పూల వర్షం కురిపించారు. వైసీపీ జిందాబాద్ అంటూ యువకులు కాబోయే మంత్రి నల్లపరెడ్డి ప్రదర్శన కుమార్ రెడ్డి పురవీధులలో నినాదాలు చేస్తూ డప్పులు వాయించారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూ యువకులు, మహిళలు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటున్నారని ఇది విజయానికి సంకేతం అని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలలో భాగంగా మినగల్లు, పంచేడు గ్రామాలలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ ఇతర కార్యక్రమాలకు విజయవాడ నుంచి నేరుగా బటన్ నొక్కి మీ అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. కులం మతం పార్టీలకతీతంగా గ్రామపంచాయతీలో లబ్ధిదారులకు చేసిన సహాయం ఈ ఐదు సంవత్సరాల లో జగన్మోహన్ రెడ్డి అందించిన విషయం మీకు అందరికీ తెలుసు అన్నారు. చంద్రబాబు నాయుడు వాలంటీర్స్ పెన్షన్స్ పంపిణీ చేయకూడదని తన చెంచా అయిన నిమ్మగడ్డ రమేష్ చేత కోర్టులో వేయించి స్టేజి తీసుకొని వచ్చిన విషయం మీ అందరికీ తెలుసు అని ప్రతి నెల ఒకటో తేదీ వికలాంగులు వితంతువులు ముసలి వాళ్లు అందరూ చాలా బాధలు పట్టారని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 33 మంది వృద్ధులు చనిపోయారని తెలిపారు. ఎలక్షన్లో ఇవ్వకూడదని ఆంక్షలు పెట్టి కోర్టులో స్టే తీసుకొని వచ్చి చంద్రబాబునాయుడు చేసిన కుట్ర ఈనెల పెన్షన్లు ఒకటే తేదీ వచ్చాయో లేదో అన్నారుమ దీంట్లో ఆరితేరిన వ్యక్తి ఏది కూడా ప్రజలకు అందకూడదని ఆయన చెంచాలకి కోటీశ్వరులకు మాత్రమే లబ్ధి పొందాలి. 2014 ఎన్నికల వాగ్దానాలు చంద్రబాబు నాయుడు చేశాడని అవి మీ అందరికి తెలుసు అన్నారు. రైతుల రుణమాఫీ చేస్తామని చెప్పడం జరిగింది. బంగారు రుణాలు



చేస్తానని చెప్పడం అలాగే డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని చెప్పడం ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి పేరుతో నాయకులు మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తానని చంద్రబాబు నాయుడు మోసం చేశాడని ఎన్నికలు వస్తున్నాయి దాదాపు వాగ్దానాలకే ఎక్కువ సేపు కేటాయించి చంద్రబాబు నాయుడు మోసం చేసి ఓట్లు వేయించుకొని ఏ విధంగా అంతకుముందు ముఖ్యమంత్రిగా మిమ్మల్ని అందరిని నిర్లక్ష్యం చేసి మోసం చేశారని మీ అందరికి తెలుసు అన్నారు. జగన్మోహన్ రెడ్డి పేదలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఐదు లక్షలు ఇస్తుంటే దానిని 25 లక్షలకు పెంచినటువంటి ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. మిమ్మల్ని నమ్ముకున్ననేను కానీ, విజయ్ సాయి రెడ్డి గాని, జగన్మోహన్ రెడ్డి గాని పేదలను నమ్ముకుంటే వాళ్లే మనల్ని మనసులో పెట్టుకొని ఎంతో పైకి తీసుకెళ్లాలో అంత పైకి తీసుకొని వెళ్తారని ఆయన తెలిపారు. మే 13వ తేదీ జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై రెండు కోట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సుప్రజా మురళి, వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు చెర్లో సతీష్ రెడ్డి,వీడుగు మధు, శ్రీహరి, దాసరి ప్రభాకర్, అనిల్ కుమార్ రెడ్డి, అనంతమ్మ, ప్రవళిక, నరసింహారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# షర్మిల రోడ్ షో జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### - కోవూరు కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి.

**కోవూరు (మేజర్ న్యూస్)** స్థానిక పడుగుపాడులోని పుచ్చలపల్లి కళ్యాణ మండపం నందు మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం కొవ్వూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షర్మిల రోడ్ షోకు అశేషంగా జనాలు వచ్చారని ఈరోజు షో ను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ప్రత్యేకంగా జర్నలిస్టు మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన అభయ హస్తం పేరుతో కోవూరు నియోజకవర్గ మేనిఫెస్టోని విధులు చేసి కోవూరు ప్రజలు



ఒక అవకాశం కల్పించండి అభివృద్ధి చేసి చూపిస్తానని ఈ సందర్భంగా కోవూరు ప్రజలకి విజ్ఞప్తి చేశారు.

## కులమత పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

### ఎంపీపి చింతం రెడ్డి పద్మావతి

### ఏ సీ నగర్ లో ఇంటింటా యాత్రకు అపూర్వ స్పందన



**సీతారామపురం మేజర్ న్యూస్**ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన కుల, మత భేదాలు లేకుండా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాయని ఎంపీపి చింతం రెడ్డి పద్మావతి పేర్కొన్నారు. మండలం లోని బశినేని పల్లి పంచాయతీ లోని ఏ సీ నగర్ లో చేపట్టిన ప్రచార యాత్రకి అపూర్వ స్పందన లభించింది. తొలుతఎంపీపి పద్మావతి, మండల కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి, యువనాయకుడు చింతంరెడ్డి లోకేష్ రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీపి మాట్లాడుతూ జగనన్న పాలన లో అన్ని వర్గాలుకు మేలు జరిగి ప్రతి కుటుంబం సంతోషం గా ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు కొనసాగించుకుని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్య మంత్రి ని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబు వస్తే మళ్ళీ రాష్ట్రము రావణ కాష్ట లాగా మారి కరువు పరిస్థితి లలో ప్రజలు ఇబ్బందులు కు గురికావడం జరుగుతుందన్నారు. చంద్రబాబు ఎన్ని అబద్దపు హామీ లు ఇచ్చినా మోసపోవద్దని, ఇచ్చిన మాట ప్రకారం నిలబడే జగనన్న కి 175 కి 175 స్థానాలు గెలిపించి తెలుగు దేశం పార్టీ ని భూస్థాపితం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పల్లె విజయమ్మ నూతన్,సచివాలయం కన్వీనర్ లు చింతం రెడ్డి వెంకటేశ్వర్లు, ముటుకొండు వెంకట సుబ్బారెడి, తమ్మి శెట్టి శ్రీనివాసులు,కప్పా శ్రీనివాసులు,తమ్మి శెట్టి వెంకటనారాయణ, వెంకటాద్రి, ఈర్ల వెంకటయ్య, యేసు రత్నం, శిఖమని, వెంకటయ్య రోశయ్య, సీ మోను,తదితరులు పాల్గొన్నారు.

## "ఆనం"కు ఓటేస్తేనే అభివృద్ధి సాధ్యం



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి మాజీ మంత్రి, నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికే సాధ్యమని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని134పోలింగ్స్టేషన్ పరిదిలో తెలుగుదేశం నాయకుడుతోడేటి వెంకటయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందరికీ కరపత్రాలు అందజేస్తూ టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిలకు అందరూ ఓట్లేసి విజయం చేకూర్చాలని కోరారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రామనారాయణరెడ్డి గతంలో సాధించిన వేలాదికోట్ల రూపాయల అనూహ్యప్రగతిని అందరూ గుర్తించాలని, మళ్ళీ అలాంటి అభివృద్ధిని కోరుకుంటూ ఈ ఎన్నికల్లో ఆదరించి ఆశీర్వదించి విజయం చేకూర్చాలని, సామాజికసేవాప్రదాత, ఉన్నత,సేవా భావాలు కలిగిని ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిని ఆదరించి ఆశీర్వదించి విజయం చేకూర్చాలని, ఇరువురికి సైకిల్గుర్తుపై ఓట్లేయాలని వెంకటయ్య కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు అంబటి నాగేశ్వరరావు, దేవరాల పాపయ్య, తోడేటి రవి, పసుపులేటి మనోజ్కుమార్, వంటేరు మల్లికార్జున,పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమానికే సూపర్ సిక్స్ పథకాలు

**- సైకిల్ కు ఓటేయండి.. అభివృద్ధికి తోడ్పడండి**
**- మర్రిపాడుకు తప్పకుండా సోమశిల జలాలు**
**- ఎన్నికల ప్రచారంలో ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి**

**మర్రిపాడు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజల సంక్షేమానికి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారని ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మర్రిపాడు మండలంలోని పల్లవోలు ఇర్లపాడు చిలకపాడు ఏపిలిగుంట పంచాయతీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు లబ్ధి చేకూరాలన్న రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా సైకిల్ గుర్తుకి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే వాగ్దానాలు చేసిన సూపర్ సిక్స్ పథకాల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ జనసేన నాయకులు నలిశెట్టి శ్రీధర్ టిడిపి మండల కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు



పుట్టం బ్రహ్మానందరెడ్డి మాజీ మండల కన్వీనర్ శాఖమూరి నారాయణ మాజీ ఎంపీపీ కటారి రమణయ్య మాజీ మండల ఉపాధ్యక్షులు కోనంకి శ్రీనివాసులు నాయుడు తాతిరెడ్డి వీరారెడ్డి తిక్కవరం టిడిపి నాయకులు చంద్రబాబు సుబ్బారావు చాబోలు సర్పంచ్ పుట్టం శ్రీనివాసులు రెడ్డి చిలకపాడు మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి బొర్ర సుబ్బారెడ్డి పులుకొల్లు బ్రహ్మయ్య టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గాలిబోయిన లక్ష్మీనరసయ్య తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు లో పేదవర్గాల్లో దూసుకెళుతున్న " చేవూరు"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు అసెంబ్లీనియోజకవర్గవర్గ పరిధిలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రెండవ దపా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న చేవూరు శ్రీధర్‌రెడ్డి నియోజకవర్గంలోని బలహీన వర్గాల్లో మంచి ఆదరణ పొందుతూ దూసుకెళుతున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీలకు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు అమలుచేసిన పథకాలు, కాంగ్రెస్ ముఖ్యమంత్రులు అమలుచేసిన సంక్షేమపథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఆయన అందరికి వివరిస్తున్నారు. ప్రధానంగా దివం గత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమపథకాలను వివరించడం తోపాటు కాంగ్రెస్‌హయాంలోనే ఆత్మకూరు నియోజకవర్గంలో అనూహ్య అభివృద్ధి జరిగిందని కూడా ప్రజలకు చెబుతూ అందరి ఆదరణ పొందుతున్నారు. చేవూరు శ్రీధర్‌రెడ్డిని ఆత్మకూరు కాంగ్రెస్ అభ్యర్థిగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్‌షర్మిలారెడ్డి ప్రకటించడం, ఈమేరకు శ్రీధర్‌రెడ్డి జాతీయకాంగ్రెస్ నాయకులు, నెల్లూరు జిల్లా పూర్వపు కలెక్టర్, నెల్లూరు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కొప్పోలు రాజు, ఇతర పలువురు జిల్లా నాయకులతో కలిసి చేవూరు శ్రీధర్‌రెడ్డి గతనెల25వతేదీ తన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారినికి అందజేయడం తెల్సిందే. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ అయిన చేవూరు శ్రీధర్‌రెడ్డి 2019లో కూడా ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేశారు. శ్రీధర్‌రెడ్డి విద్యార్థి దశనుండి ఎన్ఎస్‌యుఐ, యువజనకాంగ్రెస్, కాంగ్రెస్‌లలో వివిద హోదాల్లో పనిచేసి గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్‌లో కొనసాగుతున్నారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన శ్రీధర్‌రెడ్డి పార్టీలో అత్యంత చురుకైన నాయకుడుగా, మంచి వాగ్ధాటి కలిగిన వక్తగా, ప్రజలను ఆకట్టుకునే సమర్ధత కలిగిన నేతగా గుర్తింపు ఉంది. రాజశేఖర్‌రెడ్డి మృతిచెందాక వైఎస్ఆర్ ఆశయసాధన సమితి ఏర్పాటుచేసి అనేక సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహించిన శ్రీధర్‌రెడ్డిని అందరూ ఆదరించి ఈఎన్నికల్లో ఓట్లేయాలన్న తలంపుతో ఉన్నారు. ఆయన ప్రచారాన్ని సాగిస్తున్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని అంశాలు, వైసిపి,బిజెపి, తెలుగుదేశం పాలనా వైఫల్యాలలను తన ప్రచారంలో ఎండగడుతూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. శ్రీధర్‌రెడ్డి గతంలో ఆత్మకూరు మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా కూడా పోటీచేశారు. ఆయన మండల, నియోజకవర్గ,జిల్లా,రాష్ట్రస్థాయి వివిద హోదాల కాంగ్రెస్ పదవులు నిర్వహించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో తగినంత అనుచరగణం కలిగిన శ్రీధర్‌రెడ్డి రెండవదపా ఎన్నికల బరిలో నిలిచి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఆత్మకూరులో అన్యాక్రాంతమవుతున్న కాంగ్రెస్ కార్యాలయాన్ని ఆయన పరిరక్షించి రా.ఈవ్‌గాంధీభవన్‌గా కొనసాగిస్తున్నారు. ఆత్మకూరు పట్టణ నడిబొడ్డున దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రాజీవ్‌గాంధీల విగ్రహాలను శ్రీధర్‌రెడ్డి ఎంతో వ్యయప్రయాసలతో స్వతహాగా ఏర్పాటు చేశారు. ఆయన తాజా ఎన్నికల ప్రచారాంశాలు ఇతర పార్టీలపై గణనీయమైన ప్రభావం చూపగలవని పలువురు భావిస్తున్నారు.

## దర్గాను దర్శించుకున్న కర్నూలు ఎమ్మెల్యే



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాను సోమవారం కర్నూలు ఎమ్మెల్యే ఎండి హఫీస్ ఖాన్ సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా దర్గా లోపల ఉన్న ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మల సమాధులపై గలేఫ్ వస్త్రాలు పూల దుప్పట్లు ఉంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు పూజారి జునైద్ సమాధులపై ఉన్న గలేఫ్ వస్త్రాలను బహుకరించి ప్రార్థనలు చేపట్టారు ఈ మేరకు కర్నూలు ఎమ్మెల్యే హఫీస్ ఖాన్ మాట్లాడుతూ ఏఎస్ పేట లోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగిందని తెలిపారు మైనారిటీలు అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే రాష్ట్రానికి మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు ఈ మేరకు ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు అనంతరం ఏఎస్పేట మండల వైఎస్ఆర్సిపి నాయకులు జెసిఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి తదితరులు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి వైసిపి నాయకులు సంధాని భాష ఇలియాజ్ షేక్ షేరాజ్ అలీ షేక్ ఖాదర్ బాషా రంతుల్లా కరిముల్లా సాబ్జాన్ రహిమాన్ ముజీర్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు

## సాగరంలో టిడిపి యూత్ ప్రచార జోరు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన అనంతసాగరంలో సోమవారం టిడిపి పార్టీ యూత్ ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. షేక్ జావిద్ ఆధ్వర్యంలో బీసీ కాలనీ, చిన్న గుండం వీధి, నడి వీధి, పూసల కాలనీ తదితర ప్రాంతాలకు వెళ్లి ఆనం ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో గౌస్, సైఫు, అమీర్, ముజ్జు, కామిల్, మస్తాన్, నియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సజావుగాసాగుతున్న పోస్టల్‌బ్యాలెట్ ఓటింగ్ -కలెక్టర్ హరినారాయణన్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లాలో సార్వత్రిక ఎన్నికల పోస్టల్‌బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. ఆయన సోమవారం ఆత్మకూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌కాలేజిలో ఏర్పాటు చేసిన పోస్టల్‌బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలో ఓటింగ్ తీరు, సిబ్బంది నిర్వహణ తదితర అంశాలను ఆయన నిశితంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ విధులకు హాజరయ్యే సిబ్బందికి ఎన్నికలసంఘం సూచనలతో ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఎన్నికల విదులకు హాజరయ్యే సిబ్బంది ఓటుహక్కు వినియోగించుకు నేందుకు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్‌కాలేజిలో ఆరు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఆత్మకూరు నియోజక వర్గానికి సంబంధించి 2351మంది పోస్టల్‌బ్యాలెట్‌లను వినియోగించుకోనున్నారని కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్ స్థానిక ఆంధ్రాఇంజనీరింగ్ కాలేజిలో ఎలక్ట్రినిక్ ఓటింగ్ మిషన్ల కమీషనింగ్, స్ట్రాంగ్‌రూములను పరిశీలించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కె.మధులత, డిఎస్‌పి ఎన్.కోటారెడ్డి, తహశిల్దారు శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## ఆనం గెలుపుకు డోకా లేదు... ఓటర్లు సంసిద్ధం



**అనంతసాగరం( మేజర్ న్యూస్)** ఆత్మకూరు నియోజకవర్గం ఓటర్లు అభివృద్ధికే ఓటు వేయాలని నిర్ణయానికి వచ్చారని, ఆనం గెలుపుకు పక్కా గా డోకా లేదని మండల టిడిపి సీనియర్ నాయకులు దృఢ విశ్వాసాన్ని ప్రకటించారు. మండల కేంద్రమైన అనంతసాగరం తో పాటు మంగుపల్లి, లింగంగుంట గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆనం ప్రచారాలకు, స్థానికంగా గడపగడప కార్యక్రమాలకు ఓటర్లు, ప్రజలు తమను ఆహ్వానిస్తున్న తీరును గమనిస్తే గెలుపు నల్లేరు మీద నడకే అని మండల పార్టీ అధ్యక్షురాలు మునగపాటి సునీత, నాయకులు అన్నారు. గడపగడపకు వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ నీ వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాతపాటి మధుసూదన్ రెడ్డి, సాగరం ఎంపీటీసీ రాపూరు సుజాతమ్మ, కొన్ని తిరుపతి నాయుడు, రాపూరు సుబ్బారెడ్డి, చల్ల శివారెడ్డి, మెట్టుకూరు మనోజ్ కుమార్ రెడ్డి, మస్తాన్ రెడ్డి,చంద్ర హరికృష్ణ నాయుడు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## టిడిపి నేతలు ఇంటింటి ప్రచారం



**సంగం మేజర్ న్యూస్** ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని సంఘం మండల టిడిపి అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్ టిడిపి సీనియర్ నాయకులు కొరిమెర్ల శ్రీనివాస చౌదరి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆరు సూత్రాల పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి ఆ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలంటే ఆన%శీ% రామనారాయణరెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్రను వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ ఇంటింట ప్రచారం హరిజనవాడ కొత్తూరు చౌడమ్మ దేవాలయం వెంకయ్య స్వామి దేవాలయం ప్రాంతాలలో విస్తృతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పేర్ల రవీంద్ర సుబ్బయ్య సుధాకర్ వెంకటస్వామి ప్రేమ కుమార్ టిడిపి బిజెపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

## సోమశిల లో జోరుగా వైసిపి నేతల ప్రచారం



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం సోమశిల లో సోమవారం సాయంత్రం, మేకపాటి బంధువు పాప కన్ను నిరూపారెడ్డి, ఉప్పలపాడు సర్పంచ్ ఊరి బిండి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బత్రెడ్డి పోలిరెడ్డి, ఎద్దల శ్రీనివాసుల రెడ్డి, సోమశిల ఉపసర్పంచ్ షేక్ మహబూబ్ బాషా, గుండు బోయిన వెంకటరమణ, సిద్ధన పెంచల రెడ్డి, కాలేశా, ముక్కు పెద్ద మస్తాన్ గౌడ్, షేక్ అబ్దుల్ రెహమాన్, పెరుమాళ్ళ పెంచలయ్య, క్లస్టర్ ఇన్చార్జులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## తెలుగుదేశం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జీ వెంగయ్య ఆధ్వర్యంలో ప్రచారం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం చింతలపాలెం యస్సి కాలనీ లో యస్సీ సెల్ మండల కన్వీనర్ గంగపట్ల వెంగయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు అందులో భాగంగా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ ఆరు పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 6 పథకాలు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి దిశగా తీసుకెళ్తాయన్నారు మహిళల ఉన్నతి నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి గ్యాస్ సిలిండర్లు ఉచిత పంపిణీ మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం మొదలగు పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు ఉదయగిరి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా కాకర్ల సురేష్ ను అదేవిధంగా ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగపట్ల వెంగయ్య ఐ టి డి పి మండల అధ్యక్షులు ఆరికొండ శ్రీనివాసులు సీనియర్ టిడిపి ఎస్సీ నాయకుడు గంగపట్ల హజరత్ జిల్లా యువత కార్యదర్శి అంకి పెద్దయ్య మరియు గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**వింజమూరు మేజర్ న్యూస్** సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని వింజమూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ చీఫ్ మేనేజర్ వై రామకృష్ణ తెలిపారు సోమవారం తమ బ్రాంచ్ లో ఏర్పాటుచేసిన ఖాతా దారుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు భారతీయ స్టేట్ బ్యాంక్ ఫైనాన్స్ లిటరసీ క్యాంపులో ఏర్పాటు చేసిందన్నారు ఈమధ్య డిజిటల్ మోసాలు ఆన్లైన్ మోసాలు జరుగుతున్నాయని వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రధాన శాఖ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ఎలాంటి సమాధానానికైనా బ్యాంకు వారిని సంప్రదించి తెలుసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఉన్నారు

## ఉదయగిరి లో గాలివాన బీభత్సం





**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరిలో మండలంలో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా చల్లబడి గాలివాన బీభత్సం తోపాటు వడగండ్ల వాన కురిసింది ఈదురుగాళ్లు మండల పరిధిలోని ఉదయగిరి పల్లి గ్రామంలో గుండెబోయిన రామయ్య పశువులు ఏర్పాటు చేసిన గాలికి ఎగిరిపోయింది మే నెలలో కాసిన అత్యధిక ఉష్ణోగ్రతతో ఒక్క పూతతో ప్రజలు అల్లాడిపోయారు ఇవాన తో కొంత ఉపశమనం కుదిరిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు

# పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలను సరళని పరిశీలించిన కలెక్టర్



**ఉదయగిరి మేజర్ న్యూస్.** నెల్లూరు, జిల్లాలో సార్వత్రిక ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ చెప్పారు. సోమవారం ఉదయగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో పోలింగ్ విధులకు హాజరయ్యే సిబ్బందికి ఎన్నికల సంఘం ఓటు హక్కును వినియోగించు కోవడానికి ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింద అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి ఓటు హక్కును వినియోగించు కోవడానికిప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఫెసిలిటేషన్ కేంద్రంలో 6 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఉదయగిరి నియోజకవర్గానికి సంబంధించి 2వేల 336 మంది పోస్టల్ బ్యాలెట్ లను వినియోగించుకో న్నున్నారన్నారు. అనంతరం ఉదయగిరి సమగ్ర ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతి గృహంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల కమిషనింగ్ ను, స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి రిటర్నింగ్ అధికారి ప్రేమ్ కుమార్ , తహసిల్దార్ నెహ్రూ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ కుమార్ రెడ్డి కి జై కొడుతున్న ఉదయగిరి ప్రజలు







**కలిగిరి (మేజర్ న్యూస్ )** ఉదయగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోము. అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గం లోని ఏ గ్రామానికి వెళ్లినా కూడా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తరువాత కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అభ్యర్థులు తొలి జాబితా లోనే ఉదయగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పేరు ప్రకకటించడం తో నియోజకవర్గం లోని ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్త పరుచుతూ బాణ సంచాలు పేలుస్తూ, స్వీట్ లు పంచిన విషయం తెలిసిందే. తన నామినేషన్ కు ముందు నుంచే అనిల్ కుమార్ రెడ్డి తనదైన శైలిలో ప్రచారం చేసుకుంటున్నారు. నామినేషన్ రోజు నియోజకవర్గం లోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు వెళ్లి మద్దతు తెలిపారు. ఆ ఉత్సహన్ని చూసి గ్రామాలలో అనిల్ కుమార్ రెడ్డి కి మరింత బలం పెరిగింది. గ్రామాలలో ప్రచారం చేస్తున్నప్పుడు ఇందిరమ్మ పరిపాలన, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలు అనిల్ కుమార్ రెడ్డి కి వివరిస్తూ తమ ఓట్లు అన్నీ మీకే అని హామీ ఇస్తున్నారు. అరుంధతి, హరిజన వాడ లతో పాటు బి. సి. కాలనీ లకు వెళ్ళినప్పుడు అక్కడి ప్రజలు సోము. అనిల్ కుమార్ రెడ్డి కి బ్రహ్మ రథం పడుతూ, జై కాంగ్రెస్, జై అనిల్ కుమార్ రెడ్డి, జై వై. ఎస్. ఆర్. అంటూ నినాదాలు వేస్తూ, బాణా సంచాలు కాలుస్తూ, కాంగ్రెస్ జండాలు పట్టుకొని అనిల్ కుమార్ రెడ్డి తో పాటు ఆ ప్రాంతం వాసులు కలిసి ఇంటింటా ప్రచారం చేస్తూ, మనందరి ఓట్లు అనిల్ అన్నకే అంటూ, హస్తం గుర్తుకే మన ఓటు అంటూ ముక్త ఖంఠం తో చెప్పుతుండడం విశేషం. ఇదే విధంగా గా సామాజిక వర్గాలలో కూడా మార్పు వచ్చి అనిల్ కుమార్ రెడ్డి కి నియోజకవర్గం లోని అన్నీ గ్రామాలలో మార్పు వచ్చినట్లయితే ఉదయగిరి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి గెలవడం ఖాయం అని విశ్లేషకులు అంటున్నారు. ఒక పక్క ఇందిరమ్మ పరిపాలన, ఇంకో పక్క దివంగత నేత వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి పరిపాలన, మరో పక్క అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గం లోని కలిగిరి మండలం లో స్థానికుడు కావడం కలిసి వచ్చింది. వీటన్నిటి తో పాటు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకొంటే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వస్తుందని చెప్పడం తో పాటు,ప్రతి పేదవాడికి ఇల్లు, దున్నేవాడిదే భూమి, చట్ట సభల్లో మహిళలకు పురుషులతో సమానంగా అన్నీ హక్కులను కలిపిస్తామని . కాంగ్రెస్ పార్టీ ముందు చూపు తో దేశం కోసం చేసిన అనేక సంస్కరణ లు నేటికీ ఫలితాన్ని ఇస్తుందని,దివంగత నేత వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ఉన్నప్పుడు ఆరోగ్య శ్రీ,108, ఫీజు రియంబర్స్ మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను మళ్ళీ అమలు చేస్తామని చెప్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రైతు రుణమాఫీ రెండు లక్షలు, ప్రత్యేక హెూదా 10సంవత్సరాలు గ్యారంటీ, ఇల్లు లేని వారికి 5లక్షలతో ఇల్లు, ఉచిత విద్య, వితంతువు లకు 4000రూపాయలు పెన్షన్, వికలాంగులకు 6000రూపాయలు పెన్షన్, ఉపాధి హామీ కూలీకి రోజుకు 400రూపాయలు,మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు, రాష్ట్రము ద్వారా 2.25లక్షల ఉద్యోగాలు, రైతు పెట్టుబడి మీద 50%లాభం తో మద్దతు ధర లను కలిపిస్తూ హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పరిశ్రమలు పెట్టే వారికి రాయితీ లు ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో 90శాతం నిధులను గ్రాంట్లు గా,10శాతం నిధులను ప్రత్యేక హెూదా కలిగిన రాష్టాలకు రుణం గా ఇస్తామన్నారు. ఇందిరా గాంధీ పేదలపాలిట పెన్నిధి అన్నారు. దేశం లో నెలకొన్న అసమానతలను తొలిగించేందుకు ఇందిరా గాంధీ చేసిన కృషి ఎనలేనిదని, నియోజకవర్గం లోని ప్రజలకు చెప్తుండడం తో ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుంది. ఇదే విదంగా నియోజకవర్గం లోని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన మేని పేస్టో ని ప్రజలు ఆదరించినట్లయితే కాంగ్రెస్ పార్టీ కి నియోజకవర్గం లో గెలుపుకు తిరుగులేదని, కాంగ్రెస్ పార్టీ తరపున సోము అనిల్ కుమార్ రెడ్డి గెలవడం ఖాయం అని నియోజకవర్గం లోని అన్నీ గ్రామాలలో ప్రజలు ఆయా గ్రామాల అంగళ్ళు, రచ్చ బండలు దగ్గర, పొలాల్లో, ముఖ్యం గా మహిళ లు బారాకట్ట ఆడుకునే దగ్గర చర్చించుకోవడం గమనార్హం.

## రాజన్నను ఆశీర్వదించండి ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి-మేకపాటి శ్రీదేవమ్మ



**వింజమూరు మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఆయన సతీమణి మేకపాటి శ్రీదేవమ్మ తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ రేవ నూరి శ్రీనివాసులు రెడ్డి గున్నం ప్రసాద్ రెడ్డి నారపరెడ్డి ఎం చిన్నికృష్ణారెడ్డి ఎం లక్ష్మీ ప్రసాద్ రెడ్డి వై వెంకటేశ్వర రెడ్డి కర్నాటి రామిరెడ్డి లెక్కల సుధాకర్ రెడ్డి అంకినపల్లి నరసింహారెడ్డి ఉప్పరపల్లి నరసింహారెడ్డి గోపిరెడ్డి రమణారెడ్డి కొంకల వెంకటేశ్వర్లు భయపరెడ్డి విజయ్ కృష్ణారెడ్డి అన్నపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు

## ఉదయగిరి అభివృద్ధి కోసం మా నాన్నని ఆశీర్వదించండి - కాకర్ల తనయుడు కుమార్తె ప్రచారం



**జలదంకి, మేజర్ న్యూస్ :-** ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం మా నాన్నని ఆశీర్వదించండి అంటూ ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ తనయుడు సంహిత్,కుమార్తె ధాత్రి లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన నడుస్తుందని ఈ పాలనను అంతమొందించి రాజ్యాంగబద్ధమైన పాలన ప్రజలకు అందించాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.. . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సామెలు ,వల్లెపు ఏడుకొండలు, చందు, స్వర్ణ కొండప్ప నాయుడు,వంటేరు రాకేష్ రెడ్డి,టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండాపురం మండలం పొట్టిపల్లి లో తెదేపా కి షాక్.



**దుత్తలూరు మేజర్ న్యూస్.** కొండాపురం మండలం ఇస్కదామెర్ల పంచాయతీ పొట్టిపల్లి గ్రామంలో తేదేపా కి గట్టి షాక్ తగిలింది.. సోమవారము మండల కేంద్రమైన దుత్తలూరు పార్టీ కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి సమక్షంలో తేదేపా ని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో 20 కుటుంబాలు పార్టీ లో చేరిన వారికీ మేకపాటి రాజ గోపాల్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానిచ్చారు . . ఈ కార్యక్రమంలో పొట్టి పల్లి సర్పంచ్ శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు యారవ తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి గెలుపు తథ్యం



**జలదంకి, మేజర్ న్యూస్ :-** ఈనెల 13 జరుగనున్న ఎన్నికలలో వైఎస్ఆర్సిపి అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని ఉదయగిరి నియోజకవర్గ మేకపాటి రాజగోపాల్ రెడ్డి, కోడలు శ్రియ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద బాడుగు,బలహీన అభ్యున్నతకి కృషి ఎంతో కృషి చేస్తామన్నారు వైసీపీ నాయకులు గుమ్మడి రమేష్, దామెర్ల దేవదాసు, ఒంటేరు రామచంద్రారెడ్డి,ఆలూరు నర్సారెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గం

## చేయి చేయి కలుపుదాం కాంగ్రెస్ పార్టీనిగెలిపిద్దాం : కుంతూరు శ్రీను



**కావలి మేజన్ న్యూస్:** కావలి పట్టణంలో రాహుల్ గాంధీ అభిమాని మరియు కన్యాకుమారించి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ చేస్తున్న పాదయాత్రను జయప్రదం చేయాలని విజయవంతంగా సైకిల్ యాత్ర నిర్వహించిన కుం తూరు శ్రీనివాసులు మరి ఇప్పుడు జరుగుచున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం ప్రత్యేక హోదాను సాధించుకుందాం అనే నినాదంతో కావలి నుండి కాణిపాకం వరకు సైకిల్ యాత్రను సోమవారం స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి బయలుదేరారు. అనంతరం అతను మాట్లాడుతూ గుంటూరు మాట్లాడుతూ, దేశం భవిష్యత్తు బాగుండాలన్న ప్రజలు సస్యశ్యామలంగా రైతులు సంతోషంగా ఉండాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రతి ఒక్కరు చేయి చేయి కలుపుదాం కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం ప్రత్యేక హోదాను సాధించుకుందాం అనే నినాదాలు చేస్తూ కావలి నుండి కాణిపాక0 వరకు బయలుదేరుతు నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో జరగబోతున్న షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని, అనంతరం రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. పేద ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంతూరు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచుగానిపాలెం గ్రామస్తులు వైసీపీ నుండి టిడిపి చేరికలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం చెంచుగానిపాలెంలో ప్రస్తుతం వైసీపీలో కొనసాగుతున్న గ్రామస్తులు వైసిపి కార్యకర్తలు చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలన తిరస్కరించి కావలి నియోజక వర్గ ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిపించేందుకు సాయి శక్తుల కృషి చేస్తామని, రాష్ట్రంలో మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాబోతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి దద్దాల ప్రభాకర్ గౌడ్, దద్దాల వెంకటస్వామి, దద్దాల రామకృష్ణ, దద్దాల వెంకటకృష్ణ, తదితరులు ఉన్నారు. ఈ చేరికతో కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో తెలుగు తమ్ముళ్లలో ఆనందం రెట్టింపు అయింది.

## తెలుగుదేశం అభ్యర్థులకు ఓట్లేయండి -ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం అభ్యర్థులను గెలిపిస్తేనే దళిత, బడుగు,బలహీన,మైనారిటీ వర్గాలకు సంక్షేమఫలాలు సక్రమంగా అందుతాయని, అత్యంత ప్రయోజనకర ఫలితాలు పొందగలరని, తగిన రక్షణ ఉంటుందని రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పందిటి సుబ్బయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన ఆత్మకూరు పట్టణంలోని పలుప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు కాకి శ్రీనివాసులు, తాటిపర్తి రఘు, పలిగల రమణయ్య, రియాజ్, సూరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మన దేశ, రాష్ట్ర భవిష్యత్‌ని కాపాడుకోవాలంటే..... కాంగ్రెస్ అధికారం లోకి రావాలి.....





**కావలి (మేజర్ న్యూస్ )** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే అవినీతి, అక్రమాలు తో పాటు సామాన్య ప్రజల పై పన్నుల రూపం లో నడ్డి విరుస్తున్న ప్రభుత్వాలు నుంచి విముక్తి పొంది మన దేశ, రాష్ట్ర భవిష్యత్ ని కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని కావలి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన కావలి రూరల్ మండలం లోని గౌరవరం, బట్లదీన్నే, బుడుమ గుంట గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ను నాశనం చేసి నిరుద్యోగం, ఆకలి చావులు పెంచిందన్నారు.మూడు రాజధానులు పేరుతో రాష్ట్రం లో ఎక్కడ రాజధాని అని చెప్పుకొనే పరిస్థితి లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందన్నారు. కరెంట్ చార్జీలు, రిజిస్ట్రేషన్ చార్జీలు, వాహన టాక్స్ లు, ఇంటి పన్నులు, నిత్యావసర సరుకులపై భారీగా రేట్లు పెంచిందని గుర్తు చేశారు. ఇసుక, మద్యం ఎరులై పారుతుందన్నారు.జగన్ ప్రభుత్వం గంజాయి ని ప్రోత్సహించి ఒక తరాన్ని నాశనం చేసిందన్నారు. మెగా డి. ఎస్. సి. పేరు తో నిరుద్యోగులను దగా మోసం చేసిందని ఆయన ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిపేస్టో తో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే పేద ప్రజల బతుకులు బాగుంటాయి అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే కె. జి. నుండి పి. జి. వరకు ఉచిత విద్య ఉంటుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకి నాలుగు వందల రూపాయలు వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. కావలి అసెంబ్లీ అభ్యర్థి అయినా తనను, పార్లమెంట్ అభ్యర్థి అయినా రాజు ల యొక్క హస్తం గుర్తు పై మీ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పసుపులేటి పెంచలయ్య, కె. భాస్కర్, జి. రవికాంత్, రవీంద్ర, వీరబ్రహ్మం, గురవయ్య మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బోగోలు వైసీపీ ముఖ్య నేత కాండ్ర శంకర్ నాయుడు టీడీపీ లో చేరిక

**-బోగోలు వైసీపీ కి దెబ్బ మీద దెబ్బ**
**-బోగోలులో రికార్డు మెజారిటీయే లక్ష్యం అంటున్న తెలుగు తమ్ముళ్లు**
**-సైకిల్ స్పీడ్ తో చతికిల పడ్డ వైసీపీ**



**బోగోలు మేజర్ న్యూస్:**-బోగోలు మండలంలో వైసిపికి దెబ్బ మీద దెబ్బ తగులుతూనే ఉంది. బోగోలు మేజర్ పంచాయితీ బృందావనం వీధికి చెందిన వైసీపీ ముఖ్య నాయకుడు కాండ్ర శంకర్ నాయుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. బోగోలు పంచాయతీలో ప్రచారం నిర్వహిస్తున్న కావ్య క్రిష్ణారెడ్డి ఆయనకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బోగోలు మండలంలో నిత్యం జరుగుతున్న చేరికలతో తెలుగు తమ్ముళ్ల జోష్ నెలకొంది. బోగోలు మండలంలో టిడిపి రికార్డు మెజారిటీ సాధించబోతుందని తెలుగు తమ్ముళ్లు భావిస్తున్నారు. సైకిల్ స్పీడుతో వైసీపీ చతికల్ల పడింది.

## బోగోలు వైసీపీ మాజీ ఉపాధ్యక్షుడు కోడూరు లక్ష్మీరెడ్డి టిడిపిలో చేరిక

**టీడీపీలోకి వరుస చేరికలతో బోగోలు వైసీపీలో అంతర్మదనం**
**అధికారంలోకి రాబోయేది కూటమి ప్రభుత్వం కావడంతో రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు**



**బోగోలు మేజర్ న్యూస్ :**-బోగోలు మండలం జక్కేపల్లి గూడూరు కు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ కోడూరు లక్ష్మిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనతో పాటు చిరమణ వెంకటేశ్వర్లు, పాపన సుబ్బారెడ్డి వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. బోగోలులో ప్రచారం నిర్వహిస్తున్న ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.. తెలుగుదేశం పార్టీలోకి వరుసగా చేరికలు జరుగుతుండటంతో వైసిపి పార్టీలో అంతర్మధనం మొదలైంది.. రాష్ట్రంలో రాబోయేది ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కావడంతో రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని తెలుగు తమ్ముళ్లు భావిస్తున్నారు.

## వైసిపినేతల ముమ్మర ఎన్నికల ప్రచారం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 22వవార్డు పరిధిలో సోమవారం వైసిపి నాయకులు ముమ్మరంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లారు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి , మాజీ సొసైటి చైర్మెన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, తదితరులు వార్డుపరిధిలోని గ్రామాల్లో ఇంటింటికెళ్ళి వైసిపి కరపత్రాలను అందజేశారు. వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిలకు అందరూ ఓట్లేసి విజయం చేకూర్చాలని వారు కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమపథకాలు, సంస్కరణలు, కొత్త వ్యవస్థల గురించి వారు వివరించారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటుండడం, సమస్యలపరిష్కారానికి, ప్రజావసరాలు తీర్చేందుకు గ్రామవారీగా మ్యానిఫెస్టో రూపొందించి రానున్న ఐదేళ్ళలో అమలుకు సమాయత్తం కావడం తదితరాలను వారు ప్రజలకు వివరించి అందరూ మళ్ళీ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేలా వైసిపి అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని డాక్టర్ ఆదిశేషయ్య, ఆనందరెడ్డి తదితరులు కోరారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు వల్లెపు వెంకటేశ్వర్లు, వల్లెపు తిరుపాలు, యానాదయ్య, వెంకటేశ్వర్లు,భాస్కర్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

# ఎన్నికల సమయానికి సర్వేపల్లిలో వైసీపీ ఖాళీ...

## అయ్యగారిపాళెం, నేదురుపల్లి గ్రామాలలో సోమిరెడ్డికి ఘన స్వాగతం...

**పొదలకూరు మేజర్ న్యూస్..**ఓడిన గెలిచిన జనం కోసం బ్రతికానని కాకాణి మాత్రం కేవలం ధనం కోసం బ్రతుకుతున్నాడని మాజీ మంత్రి , సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. పొదలకూరు మండలంలోని అయ్యగారిపాళెం, నేదురుపల్లి గ్రామాలలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయ్యగారిపాళెం గ్రామానికి చేరుకున్న సోమిరెడ్డికి గ్రామ సర్పంచ్ కండే నరసమ్మ ఆధ్వర్యంలో గజమాలతో ఘన స్వాగతం పలికి అడుగడుగునా నిరాజనం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో నేరాలు, ఘోరాలు, దౌర్జన్యాలు,అవినీతి, అక్రమాలు తప్పా రైతాంగానికి చేసిందేమి లేదన్నారు.అధికారం ఉన్నా లేకపోయినా గెలిచిన ఓడిన జనం కోసమే బ్రతికానని అన్నారు. కాకాణి మాత్రం ధనం కోసం మాత్రమే బ్రతుకుతున్నాడని సాయంత్రానికి క్యాష్ లెక్కపెట్టందే నిద్రపట్టదని తెలిపారు.తన రాజకీయ జీవితంలో ఎన్నో పోరాటాలు చేశారని ఎప్పుడు ఎవరూ కేసులు పెట్టలేదని వైసీపీ ప్రభుత్వంలో కాకాణి 18 కేసులు పెట్టారని అన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో ఎంతో మంది అమాయకుపై కేసులు పెట్టి వారి జీవితాలతో కాకాణి ఆడుకున్నారని అన్నారు. పొదలకూరు పూర్వపు తహసీల్దారు స్వాతి జీవితం నాశనం చేశారని దుయ్యబట్టారు. మరో తహసీల్దారు ఐ.ఎస్.ప్రసాద్ సస్పెండ్ అయ్యారన్నారు.మా



నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వంలో ఏఏఎస్, ఐపిఎస్ లు బూటు కాళ్లకింద నలిగాయని అన్నారు.జగన్ ప్రభుత్వం కూనీ అయిందని ధ్వంజమెత్తారు.టిడిపి మ్యానిఫెస్టో మహిళలకు వరంలాంటిదని అన్నారు.సాధారణ మరణం చెందితే చంద్రన్నభీమా ద్వారా రూ.5 లక్షలు , రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే 10 లక్షలు వర్తిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు,బిజెపి సీనియర్ నాయకుడు వీరేంద్ర, కండే నరసయ్య, పి.పి.ఎన్ ప్రసాద్, బక్కయ్య నాయుడు, మందాటి రవీంద్ర, గంగయ్య, రామలింగయ్య నాయుడు, పులిపాటి వెంకటరత్నం నాయుడు,దర్శి విజయబాబు, దేవరం విజయమ్మ పల్లారపు కృష్ణ, మైనారిటీ నాయకులు ఖాదర్ భాషా,షబ్బీర్, ముక్తార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత బీచ్‌పై అవగాహన.



**ముత్తుకూరు మే 6 (మేజర్ న్యూస్)**అదానీ ఫౌండేషన్ అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కృష్ణపట్నం బీచ్‌లో సీ వాటర్ స్టాండ్ అప్ పేడ్లర్స్ ద్వారా కృష్ణపట్నం గ్రామ లో సముద్ర తీరంలో ప్లాస్టిక్ రహిత బీచ్ అవగాహన నిర్వహించడం జరిగింది.అదాని కృష్ణపట్నం పోర్ట్ సి ఓ ఓ రాజన్ బాబు, సెక్యూరిటీ హెడ్ మేజర్ వెంకటేష్ భాస్కర్, ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్, మరియు మెరైన్ డిపార్ట్‌మెంట్ కలిసి కృష్ణపట్నం బీచ్‌లో 11 మంది సభ్యులతో కూడిన టీమ్‌ను కృష్ణపట్నం గ్రామస్తులతో కలిసి ఏర్పాటు చేయడం జరిగింది.అదాని కృష్ణపట్నం పోర్ట్ సిఈ ఓజి జె రావు మార్గదర్శకత్వంలో, అదానీ ఫౌండేషన్ బృందం మరియుఅదాని కృష్ణపట్నం పోర్ట్ బృందం సముద్రపు నీటి స్టాండ్ అప్ పేడర్ల లు ద్వారా ప్లాస్టిక్ రహిత బీచ్ ప్రచారాన్ని చేయడంలో గ్రామస్తులను భాగస్వామ్యం చేసింది.ఈ ప్రచారానికి మద్దతుగా కృష్ణపట్నం బీచ్‌ను శుభ్రం చేసిన ప్రచార కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.కృష్ణపట్నం గ్రామానికి చెందిన పెడలింగ్ టీమ్ సభ్యులను, ప్రచారకర్తలను మెమోంటోలతో సత్కరించారు.పాండిచ్చేరి బీచ్ నుండి మే 1, 2024న తెడ్డు పడవ ల ద్వారా సముద్రం లో ప్రయాణం సాగిస్తూ కృష్ణపట్నం చేరుకున్నది. ఈ బృందం పాండిచ్చేరి, తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్ 3 రాష్ట్రాల మీదుగా 350 కిలోమీటర్లు తెడ్డు పడవ సాగిస్తూ తీర ప్రాం తాలు ప్లాస్టిక్ రహితంగా ఉండేందుకు ప్రచారం చేస్తున్నారు. భారతదేశంలోని బీచ్‌లను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు నిలిచినందుకు పేడ్లింగ్ టీమ్ లీడర్ సతీష్ ను అభినందించారు.పోర్ట్ ప్రతినిధులు అభినందించారు.

## నారికేళ్ళపల్లిలో భారీ మెజార్టీ సాధిస్తాం.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్.



**ముత్తుకూరు ,మే 6 (మేజర్ న్యూస్)** సార్వత్రిక ఎన్నికల్లోనారికేళ్ళపల్లి గ్రామపంచాయతీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తీసుకొస్తామని స్థానిక వైసిపి నాయకులు సవాల్ చేశారు. సోమవారం గాదెలవాగు , దళితవాడ గ్రామాల్లో మూడో రోజు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడారు. సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గురుమూర్తి గెలిచే విధంగా ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ప్రజలను మోసం చేసే విధంగా టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో మోసపూరితమని నాయకులు విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజలు నమ్మే విధంగా ఉందని ఈ విషయాన్ని గమనించాలి అన్నారు. ఫ్యాన్ కు ఓటు వేస్తేనే ప్రభుత్వ పథకాలు కొనసాగుతాయని నాయకులు ఇంటింటికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి, పార్టీ నాయకులు కాటంరెడ్డి వసంత కుమార్ రెడ్డి, అత్తిపాటి భాస్కర్, మాజీ సర్పంచ్ బల్లెం వెంకటరమణయ్య , హేమంత్ రెడ్డి, ఆలపాక వెంకట రమణయ్య, హరిబాబు, సీతారామయ్య, మురళీ , పోలిశెట్టి మధు, అంకయ్య, ఉప సర్పంచ్ కరుణాకర్ , మహిళా నాయకురాలు లతారెడ్డి, గీష్మితారెడ్డి , శివయ్య , తదితరులు పాల్గొన్నారు

## కాకాని చేసిన పనులే ఆయనను మరలా గెలిపిస్తాయి: చింతోపు సర్పంచ్



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండల పరిధిలోని చింతోపు పంచాయతీకి చెందిన ఆంజనేయపురం, హరిజనవాడ ప్రాంతాలలో చింతోపు సర్పంచ్ లేబూరు మల్లికార్జున ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి సర్వేపల్లి నియోజకవర్గం లో కాకాని గోవర్ధన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ మరల వైఎస్ఆర్సిపి పార్టీకి ఓటు వేసి కాకాని గోవర్ధన్ రెడ్డిని మరొకసారి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చింతోపు గ్రామానికి సంబంధించి సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, స్మశానం పనులు పూర్తిచేసిన కాకాని గోవర్ధన్ రెడ్డిని మూడోసారి గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో లేబూరు బాలాజీ, లేబూరు మహేష్, జగన్నాటి వీరరాఘవయ్య, వినుకొండ సుధాకర్, చిట్టి బోయిన వెంకటేశ్వర్లు, ఎల్తూరి మల్లికార్జున, ఎల్తూరి వెంకయ్య, పాశం శివకుమార్, పాశం వెంకటేశ్వర్లు, తుపాకుల కామాక్షమ్మ, పసుపులేటి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో దూసుకెళుతున్న "ఆనం"

### -పెరుగుతున్న ఆదరణ





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాఖామంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి నియోజకవర్గంలో ముమ్మరంగా పర్యటిస్తూ ప్రచారంలో దూసుకెళుతుండగా ఆయనకు రోజురోజుకూ ప్రజాదరణ పెరుగుతోంది. సోమవారం ఆయనను అనంతసాగరం మండలానికి చెందిన ప్రముఖ వైసిపి నాయకుడు అంబటి నారాయణరెడ్డి కలిసి మద్ధతు ప్రకటించారు. ఆయన ఆత్మకూరు బరిలో అడుగుపెట్టిన క్షణంనుండే నియోజకవర్గ, మండల,మున్సిపల్ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు తెలుగుదేశంలో చేరి ఆయన విజయం కోసం కృషి చేస్తున్నారు. ఇటీవలనే జిల్లా కేంద్రసహకారబ్యాంకు మాజీ చైర్మెన్ మెటుకూరు ధనుంజయరెడ్డి కూడా తెలుగుదేశంలో చేరిన విషయం తెల్సిందే. ఇక ఆత్మకూరు పట్టణంలో వార్డులవారీగా అనేకమంది టిడిపిలో చేరుతుండడం, అన్నిమండలాల్లోని గ్రామాలవారీగా అనేకమంది టిడిపిలో చేరుతుండడంతో ఆయనకు ఆదరణ రోజురోజుకూ పెరుగుతోంది. మండుటెండలు, వడగాడ్పులుసైతం లెక్కచేయకుండా రామనారాయణరెడ్డి నియోజకవర్గంలో సుడిగాలిపర్యటనలు జరుపుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గతంలో ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యేగా ప్రతానిధ్యం వహించినసమయంలో మంత్రిగా వ్యవహారించడం, అనూహ్యంగా 3600కోట్ల రూపాయలతో అనేకానేక అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేయడం, విద్య,వైద్యం,వ్యవసాయం తదితరాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రాంతీయ, ప్రాథమిక వైద్యశాలలు, విద్యాసంస్థలు సాధించడం, రోడ్లు,వంతెనలు,జాతీయరహదారులు తదితర మౌళిక వసతులు కల్పించడం తదితరాలతో ఆయనకు నియోజకవర్గంలో వ్యక్తిగత ఆదరణ మెండుగా ఉంది. ఇక ప్రభుత్వంపై వ్యతిరేకత, జనసేన,బిజెపిలపొత్తు తదితర పరిణామాలు ఆయనకు బాగా కలిసొచ్చే అంశాలుగా ఉన్నాయి. ఆయన స్వయంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటుండగా తెలుగుదేశం శ్రేణులు గ్రామగ్రామాన, వాడవాడలా ముమ్మరంగా ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తున్నారు.

## మద్యం కేసులోపరారీలో ఉన్న ముద్దాయి అరెస్టు..



**పొదలకూరు మేజర్ న్యూస్..**మండలంలో విరువూరు గ్రామంలోని రైస్ మిల్లులో మద్యం కేసులో పరారీలో ఉన్న ఏ3 ముద్దాయి తాటిపర్తికి చెందిన చిన్ని రెడ్డిని సోమవారం సెబ్ సీఐ వెంకట్రావు అరెస్టు చేసికోర్టుకు హాజరుపరిచారు. దీంతో ఈ కేస =లో 8 మంది ముద్దాయిలను అరెస్టు చేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.

## పొంగూరు నారాయణ ని గెలిపించండి



**(నెల్లూరు మేజర్ న్యూస్)** జనసేన నాయకులు గునుకుల కిషోర్ నెల్లూరు సిటీ సుబేదార్ పేట నందు గల వారి కార్యాలయంలో మాట్లాడుతూ పొత్తు గెలవాలి ప్రభుత్వం మారాలి అంటూ నెల్లూరుకి విచ్చేసిన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి అడుగడుగునా స్వాగతించిన లక్షలాది అభిమానులకు, నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా అభినందనలు ధన్యవాదములు వ్యక్తిగత కారణాలతో దూరమైన నాయకులు ఎటెల్లినా మేమంతా మీ వెంటే అంటూ తెల్లటి జెండాపై జనసేన అనే ఆశయాలను స్పష్టంగా తెలిపే జనసేన జండా పట్టి మూడున్నర కిలోమీటర్ మద్దతు తెలిపిన జన సైనికులకు ప్రత్యేక అభినందనలు పుట్టిన గడ్డకి ఏదైనా చేయాలని ప్రజలు అడగకుండానే ఎంతో అభివృద్ధిని సాధించి ఈ రోజున మరోసారి సేవ చేయడానికి ముందుకు వచ్చిన పొంగూరు నారాయణ ని గెలిపించండి అభివృద్ధి సాధించాలంటే ఎన్ డి ఏ అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలు గుర్తు ఎరిగారు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఓడిపోతుందని జిల్లా వ్యాప్తంగా ఎన్ డి ఏ పార్టీల్లోకి వలసలు వెళ్తున్నారు రెండు సంవత్సరాలు కార్పొరేటర్ గా దేవాలయ ధర్మకర్తగా సేవలు అందించిన సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ ని పార్టీలోకి సాధారణంగా కండువా కప్పి ఆహ్వానించారు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పాత కొత్త నాయకులతో ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపించుకుని జనసేన పార్టీని బలోపేతం చేస్తాం

## టిడిపి నుంచి వైసీపీలోకి ఆగని వలసలు.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్:**నెల్లూరు 13 డివిజన్ స్థానిక కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఆధ్వర్యంలో 25 కుటుంబాలు టిడిపి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి.పార్టీలో చేరిన వారికి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కండువా వేసి సాధారంగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన ప్రతి కార్యకర్తకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు లక్ష్మయ్య రమేష్ వాసు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం- ఖలీల్ అహ్మాద్.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్:**నెల్లూరు నగరంలోని 45వ డివిజన్ కర్ణాలమిట్ట, రామమూర్తినగర్, శ్రీనివాస అగ్రహారం, వేదంవారి అగ్రహారం, అలాగే, 9వ డివిజన్ పుల్లమ్మసత్రం, కుసుమ హరిజనవాడ, నవాబుపేట సెంటర్, తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి.ఖలీల్అహ్మద్ ఎమ్మెల్సీ పర్వతారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ, కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడప గడపకు పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నేపథ్యంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలపరచి మీ బిడ్డగా నన్ను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి అయిన వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముదిరెడ్డి వేదవతి, 9వ డివిజన్ ఇంచార్జి వంగాల శ్రీనివాసులు రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యవాది కొప్పుల రాజు ను గెలిపించండి

### - అఖిల భారత ఎస్సీ ఎస్టీ ఓ బి సి మైనారిటీస్ సంఘాల

### సమాఖ్య అధ్యక్షులు: కే మహేశ్వర రాజ్




**నెల్లూరు ప్రెస్ క్లబ్ మేజర్ న్యూస్**అఖిల భారత ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనార్టీ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నేషనల్ బహుజన ఫ్రంట్, నేషనల్ అడ్వకేట్ జాక్, కేంద్ర రాష్ట్ర ప్రైవేట్ సంస్థల ఉద్యోగ సంఘాలు, కార్మిక సంఘాలు కలిసి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుదాం ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం అనే జాతీయ కార్యక్రమం లో భాగంగా నెల్లూరుకు విచ్చేసి నెల్లూరు ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రిటైర్డ్ ఐఏఎస్ కొప్పుల రాజు ప్రజాస్వామ్యవాదని, లౌకికవాది, ప్రజా హక్కుల కొరకు నిరంతరం శ్రమించే వ్యక్తి, ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తి అన్నారు. నెల్లూరులో కలెక్టర్గా పనిచేస్తున్నప్పుడు మద్యపాననిషేధం, వెలుగు పథకాలు, భూ సంస్కరణ, పేదలకు గృహ నిర్మాణాలు వంటి అనేక ప్రజాస్వామ్య కార్యక్రమాలకు సహకరించారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలు మైనారిటీ ప్రజలకు, ప్రజాస్వామ్యవాదులు కొప్పుల రాజుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజిఆర్ నారగోని, నాగుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 33వ డివిజన్ నుండి 20 కుటుంబాలు వైసీపీలో చేరిక



**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 33వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి 20 కుటుంబాలు స్వచ్ఛందంగా చేరాయి. రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై సోమవారం వైసీపీలో చేరారు. పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి బ్రదర్స్, రాష్ట్ర సేవదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో 33వ డివిజన్ నేతాజీ నగర్లోని శ్రీశ్రీ ముత్యాలమ్మ దేవస్థానం ఆర్గనైజర్స్ ముత్తు, చిరంజీవి, కదిరేష్, కిరణ్, మల్లి, ప్రశాంత్, తదితరులతోపాటు వారి మిత్రబృందం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రూరల్ అభివృద్ధిని ఆకాంక్షించి పార్టీలో చేరిన వారందరికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. భవిష్యత్తులో వారందరికీ అన్నివిధాల సంపూర్ణ సహాయ సహకారాల అందించి అండగా ఉంటానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి సంయుక్త కార్యదర్శి వైవి రామిరెడ్డి 33వ డివిజన్ ఇన్చార్జులు బెజవాడ మేఘనాథ్ సింగ్, అలగర ప్రభాకర్, అశోక్ దాస్, గాలి మోషే, 33వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేజర్ల అరుంధతి వాడలో వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచారం



**చేజర్ల, మేజర్ న్యూస్:**మండల కేంద్రమైన చేజర్ల అరుంధతి వాడలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఝుమాటి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం. సోమవారం సాయంత్రం చేజర్ల అరుంధతి వాడలో గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులతో కలసి వైయస్సార్సీపి ఆత్మకూరు నియోజకవర్గం అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి మరియు నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి వేణుంబాక విజయసాయి రెడ్డి లు చేసిన అభివృద్ధిని మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా జగనన్న ప్రభుత్వంలో ప్రజలందరికీ లభిస్తున్న పథకాలను వివరించి ఓటర్లను పేరుపేరునా పలకరించి మన అమూల్యమైన ఓటు అనే ఆయుధం ద్వారా మన నాయకులు విక్రమ్ అన్న కు మరియు విజయసాయి అన్నలకు ఓటు వేసి తద్వారా ముఖ్యమంత్రిగా జగన్ అన్నని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గడ్డం మాలకొండ రెడ్డి, వంగవరుగు దామోదర్ రెడ్డి, వంగవరుగు శివప్రసాద్ రెడ్డి,సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ ఉడతా పుల్లయ్య యాదవ్ వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ నాయకులు ఆత్మకూరు వీరాస్వామి ఆత్మకూరు పోలయ్య ఆత్మకూరు అన్వర్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆత్మకూరు గణేష్ మందాఆదామ్ వైఎస్ఆర్సిపి బీసీ సెల్ నాయకులు గువ్వల బాలయ్య, కృష్ణ చైతన్య, రమణయ్య, గట్టుపల్లి చెన్న కృష్ణయ్య, జువ్వలగుంట చెన్నకేశవులు, ఏలూరు పెంచలయ్య, వెంకటేశ్వర్లు ఆత్మకూరు వెంకటేశ్వర్లు, ఆత్మకూరు నవీన్, ఆత్మకూరు భాస్కర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనసేన ను జిల్లాలో మరింత బలోపేతం చేస్తాం

### .. ఆయన అడుగుజాడల్లో నడుస్తాం

### .. జనసేన నేత నూనె మల్లికార్జున్ యాదవ్




**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు జిల్లాలో జనసేన ను మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం పని చేస్తామని జనసేన నేత నూనె మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని ఆమని గార్డెన్స్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో చేరామని ఆయన పేర్కొన్నారు. నీతి నిజాయితీలతో రాజకీయాలు చేస్తున్న పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో తాము నిరంతరం పనిచేస్తామన్నారు.జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి అజయ్ కుమార్ గారి సూచనలతో తాను నెల్లూరు జిల్లాలో పార్టీలో చేరానని పార్టీని ముందుకు తీసుకుని వెళ్తామన్నారు.జనసేన కోసం నిరంతరం కష్టపడి పనిచేసే నేతలు కార్యకర్తలు నేతలు జిల్లాలో ఉన్నారన్నారు. జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున్ యాదవ్ సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉన్నారని అలాంటి బలమైన వ్యక్తి జనసేన రావడం వల్ల నెల్లూరు జిల్లాలో జనసేనకు మరింత బలం చేకూరిందన్నారుఈ కార్యక్రమంలో జనసేన నేతలు నాగరత్నం యాదవ్, నలిశెట్టి శ్రీధర్, , కారంపూడి కృష్ణారెడ్డి, పావు జెన్ని శేఖర్ రెడ్డి, అలహరి సుధాకర్, చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, వేటూరు రవికుమార్ , కృష్ణయ్య, చిత్తూరు రాము, మార్కెట్ సురేష్, మార్కెట్ కిషోర్, బొనబోయిన ప్రసాద్ యాదవ్, పవన్ యాదవ్, వార్డు ఇన్చార్జులు శ్రీకాంత్, అనుదీప్ రెడ్డి, ఎస్కే సుల్తాన్, రమణ, శ్రీనివాసులు ముదిరాజ్ , కాకు మురళి రెడ్డి, సూరి, కన్నా తో పాటు పలువురు జనసేన నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఆత్మకూరులో 71.8శాతం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో 71.88శాతం మంది ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు 2351 మంది ఉన్నారు. వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆదివారం 706మంది, సోమవారం 984 మంది మొత్తం 1690 మంది తమ ఓటును వినియోగించుకున్నారని స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె. మధులత పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకునేందుకు మంగళవారం గడువు అని ఆమె పేర్కొన్నారు.

## భారత చైతన్య యువజన పార్టీ కి రోజు రోజుకి ప్రజాదరణ పెరిగింది - ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ వర్మ.

**నెల్లూరు పొలిటికల్ న్యూస్:**నెల్లూరు నగర నియోజకవర్గం లో భారత చైతన్య యువజన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాళహస్తి చెంచు మహేష్ వర్మ వీవర్స్ కాలనీ, లక్ష్మీపురం, అరుణాచలం వీధి, ప్రకాష్ నగర్లో ప్రచారం చేపట్టి చెరుకు రైతు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించవలసిందిగా ప్రజల్ని కోరుకున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ వర్మ మాట్లాడుతూ!.. నియోజకవర్గం లో భారత చైతన్య యువజన పార్టీ కి రోజు రోజు కి ప్రజాదరణ పెరింగిందన్నారు. ఏ డివిజన్ కు వెళ్ళిన ప్రజలు చూపించే ఆదరణ చుస్తే కచ్చితంగా ఈ నియోజకవర్గం లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు అని స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఏ డివిజన్ లో చూసిన ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్టుగా డ్రైనేజీ వ్యవస్థ కానీ,రోడ్డు నిర్మాణాలు కానీ, మంచి నీటి సరఫరా కానీ కనీస సౌకర్యాలు లేకుండా ఉన్నాయి అన్నారు. ఇంకెన్నాళ్లు ఈ దౌర్జన్య పాలన అని మహేష్ వర్మ ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలు అర్థం చేసుకుని ఒక్కసారి మాకు అవకాశం ఇచ్చి మే 13న జరగబోయే ఎలక్షన్ లో బ్యాలెట్ మిషన్ నందు



గల 6వ నెంబర్ సీరియల్ పై గల బటన్ ను నొక్కి చెరుకు రైతు గుర్తు పై ఓటు వేసి భారత చైతన్య యువజన పార్టీ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున శర్మ, నాగార్జున, దీపక్ కృష్ణ దివ్యతేజ వర్మ , కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసారు.